# సింగిల్ పేజీ కథలు

"అదేమిటి? క్షవరానికని వెళ్ళి అప్పుడే వచ్చేసారు?"

భార్య మాటలు వినిపించుకోకుండా ధమ్ముమని కుర్చీలో కూలబడ్డాడు జానకిరాం.

"మాష్టారేమండీ!" సుందరమ్మ రెట్టించింది.

"ఏమంటావే! క్షవరం చేయించుకుంటే కాని అన్నం పెట్టవా?"


"అదేం మాటండీ!"

## పాపం జానకిరాం

"నలుగుర్లో పట్టుకొని నన్నంత మాటంటాడా? వాడికెన్ని గుండెలు? రిటైర్ అయిపోయాను కాని..వెధవని వాళ్ళ తమ్ముడు కొడుకుని ఫెయిలు చేసుండేవాడ్ని."

★★★

"నాన్నగారేరమ్మా!" కాలేజీ నుంచి అప్పుడేవచ్చిన మురళి అడిగాడు.



"ఇప్పటిదాకా మంగలి కిష్టిగాడ్ని తిట్టిపోసి ఇప్పుడే పడుకున్నారు. ఎందుకో నాకర్థం కాలేదు."

"ఆ మధ్య మా కాలేజీకి మంత్రిగారు వచ్చి-మీరంతా కట్నాలు పుచ్చుకోమని ప్రతిజ్ఞ చేయండన్నారు. పోయిందేముంది మేమంతా చేసాం. ఆ తర్వాత మంగలి సంఘం వాళ్ళు మంత్రిగారి దగ్గరకి వచ్చి ఇళ్ళస్థలాలు ఇప్పించమన్నారట. మీరు వరకట్న నిషేధానికి పాటుపడాలి-అన్నారు మంత్రిగారు. ఎలాగన్నారు మంగలివాళ్ళు. కట్నం ఇచ్చిన వాళ్ళకి పుచ్చుకున్నవాళ్ళకి క్షవరం చేయద్దని చెప్పారట." అని నవ్వాడు మురళి.

"ఏడ్చినట్టుంది. పుచ్చుకున్న వాళ్ళు-ఇచ్చినవాళ్ళు బోర్డు కట్టుకుంటారా?"

"అనేటా అనేటా తెలియదేంటి? అక్కయ్య పెళ్ళికి కట్నం ఇచ్చిన సంగతి ఈ పేటపేటంతకీ తెల్సు. అందుకని నాన్నగార్కి క్షవరం చేయనన్నాడు కిష్టిగాడు."

★★★

"మంగలి కిష్టిగాడు మనింటికే వచ్చాడండీ" అంది సుందరమ్మ.

"ఆ వెధవ చేత వచ్చినా చేయించుకోను."

"కాళ్ళ దగ్గరకి వచ్చి చేస్తుంటే ఎందుకీ బెట్టు?"

"బెట్టుకాదే పట్టు. పట్టుదల! వీళ్ళకే కాని నాకుండదా?"

"అబ్బబ్బ, వాదులాట కట్టిపెట్టి ఇలా దొడ్లోకి రండి"

"దొడ్లో అయితే అసలు చేయించుకోను. రహస్యంగా చేయించుకోడానికి నేనేమన్నా కొంపలు ముంచానా? దార్లు కొట్టానా? ఎప్పుడో ఏడాది క్రితం అల్లుడికి కట్నం ఇవ్వటానికి, ఇవేళ నా బుర్ర గొరక్కపోవటానికి సంబంధం ఏమిటి?"

సుందరమ్మకి నవ్వాగలేదు.

"నవ్వులాటే! నువ్వూ నవ్వుతావు. నవ్వప్పుడు!"

"అదేందండీ!"

"పాపులర్ కాదంటే నేను క్షవరం చేయించుకోను."

"మరిలాగే ఉండిపోతారా?" అంది బుగ్గలు నొక్కుకుంటూ.

"గాంధీగారు చెప్పారుగా: ఎవడిపని వాడు చేసుకోవటం ఉత్తమం అని. వెధవది-నెత్తిమీద మిగిలిన ఆ నాల్గు వెంట్రుకలు రాల్చుకోడానికింత గోలా? రేపు కత్తి రేతీ కొనుక్కొచ్చి నేనే చేసుకుంటాను."

"అయ్యో! ఇదేం కర్మండీ!"

"కర్మకాదు. మంగలి కిష్టిగాడి గీతోపదేశం"

"అయ్యో! మీరెలా చేసుకుంటారండీ?"

"చేసుకోలేకపోతే...ఆర్నెల్లపాటు పెంచుకొని తిరపతికి వెళ్తా! సరా!"


**-తటవర్తి రామచంద్రరావు**

కె-బ్లాక్, 31-డి, సాకేత్,
న్యూఢిల్లీ-110017.

## తప్పు

ప్యూన్ వచ్చి, ఫోన్ వచ్చిందని చెపితే-వెళ్ళి రిసీవర్ అందుకున్నాను.

"బాబుని తీసుకుని నేను హాస్పిటల్‌కి బయలుదేరుతున్నాను. మీరు వున్నపళంగా బయలుదేరి హాస్పిటల్‌కి రండి" అంది శ్రీమతి ఏడుపు దిగమింగుకుంటూ.



"బాబుకేమైంది?" బుల్లెట్‌లా వెలువడిన నా ప్రశ్నకి సమాధానం లేకుండానే అవతల ఫోన్ డిస్‌కనెక్ట్ అయింది. విషయం చెప్పకుండా శ్రీమతి ఫోన్ పెట్టేయడం నన్ను టెన్షన్‌కి గురిచేసింది. ఉదయం స్కూల్‌కి వెళ్ళేప్పుడు బాబు బాగానే వున్నాడు. మరింతలోనే ఏమై వుంటుంది. నాకేమీ తోచలేదు. ఫోన్‌లో శ్రీమతి ఏడవటం చూస్తే ఏదో జరగరానిది జరిగి వుంటుందనిపించింది. లేట్ అవర్స్‌లో కూడా అర్జంటు ఫైలు చూడాల్సి వచ్చి, ఆఫీస్‌లోనే వున్న నేను అప్పటికప్పుడు వర్క్‌కి 'పేకప్' చెప్పి హాస్పిటల్‌కి బయలుదేరాను.

హాస్పిటల్‌కి వెళ్ళేసరికి-డాక్టర్ యింకా రాలేదు. పేషంట్స్ కూర్చోవడానికి వేసిన బల్ల మీద బాబు పడుకోబెట్టబడి వున్నాడు. తాకి చూశాను. టెంపరేచర్ ఏమీ లేదు. శ్వాస కూడా బాగానే తీస్తున్నాడు. స్పృహలో లేడంతే! ప్రాబ్లమ్ ఏమిటో అర్థం కాలేదు.

ఏడుస్తున్న శ్రీమతిని మరేం పర్వాలేదని చెప్పి ఓదార్చి అసలేం జరిగిందని అడిగాను.

శ్రీమతి తెల్లమొహం వేసింది. "ఏమోనండి..నేను ఆఫీస్ నుంచి వచ్చేసరికి స్పృహ తప్పి వున్నాడు. బుక్సన్నీ తలోదిక్కు విసిరేసాడు. సామానంతా చిందర వందర చేశాడు" అంది బేలగా.

నాకేమీ అర్థం కాలేదు. మరి ఐదు నిముషాలకి డాక్టర్ వచ్చాడు. రెండు నిమిషాల చెకప్ తర్వాత నాకేసి, శ్రీమతి కేసి, మార్చి మార్చి చూస్తూ, విషయం చెప్పాడు.

నేను, శ్రీమతి తెల్లబోయాము. మరోవిధంగా నమ్మలేకపోయాము కూడా!

డాక్టర్ టేబ్లెట్స్ ఏవో అందిస్తూ "పిల్లలున్న యింటిలో పెద్దలు నేర్పుగా వ్యవహరించకపోతే ఫలితం ఇలానే వుంటుంది" అంటూ చిన్నగా మందలించాడు. శ్రీమతి నాకేసి గుర్రుగా చూసింది. నేను తలదించుకున్నాను.

ఇంటికి వస్తున్నంత సేపూ.."ఇదంతా మీవల్లే..మీవల్లే" గునుస్తూనే వుంది శ్రీమతి దారిపొడవునా.

ఇంటికి వచ్చిన తర్వాత-టేబ్లెట్స్ పొడి చేసి, నీళ్ళల్లో కలిపి, బాబు నోట్లో పోసి, బ్లాంకెట్ కప్పి, నా గదిలోకొచ్చాను. అనుమానంగా అల్మేరా వేపు చూశాను. తలుపులు తెరిచి వున్నాయి, అల్మేరాలోని సీసా స్థానభ్రంశం చెంది వుంది. సీసాలోని ద్రవం తగ్గి వుంది. నేల మీద పడి వున్న స్టీలు గ్లాసు ఫ్యానుగాలికి అటు, ఇటు వూగుతూ శబ్దం వస్తూంది. చప్పున వంగి గ్లాసందుకుని వాసన చూశాను. అదే వాసన..? 'కంజప్షన్ ఆఫ్ ఆల్కహాల్' డాక్టర్ చెప్పింది నిజమే! కాని..నిండా పదేళ్ళయినా నిండని బాబుకి అసలు తాగాలనే ఆలోచన రావడమేమిటి?

అప్పుడే అటుగా వచ్చిన శ్రీమతి నా చేతుల్లోంచి గ్లాసందుకుని, వాసన చూసి, "ముందునించే నేను మొత్తుకుంటూనే వున్నాను. చిన్నపిల్లలున్న యింటిలో ఇలాంటి అలవాట్లు కూడదని. ఇప్పుడు చూడండి! ఏమైందో" గ్లాసు దూరంగా విసిరికొట్టి విసవిసా వంటింట్లోకి వెళ్ళిపోయింది.

నిజమే! శ్రీమతి మాటల్లో ఎంతైనా నిజం వుంది. గతంలో ఎప్పుడూ నేను బయటే తీసుకునేవాడిని. కాని ప్రొహిబిషన్ వచ్చి సడలించిన తర్వాత, కూడా బార్లు తెరకపోవడంతో తప్పనిసరై ఇంట్లోనే పుచ్చుకుంటున్నాను. అయితే నాకర్థం కానిది నన్ను చూసే బాబు ఇలా చేశాడా? అని.

ఆలోచిస్తుంటే క్రమంగా నాకొక విషయం స్ఫురించింది.

నేను యింట్లో తీసుకోవడం మె లుపెట్టిన క్రొత్తల్లో-పిల్లల సహజమైన తూహలంతో బాబు ఒకటి, రెండుసార్లు " కేమిటి నాన్నా" అనడిగాడు. విషయం తె మకూడదని అప్పట్లో "దగ్గుమందని" నస్టంటీగా ఓ అబద్ధం ఆడేసాను.

ఒక తప్పుని కప్పి పుచ్చడం కో మరో తప్పుడు సమాచారం అందించిన లితం ఇది. యస్!

బాబుకి రెం లుగా దగ్గుగా వుంది. ఇద్దరమూ వుద్యో లే కావటంతో తీరిక చిక్కక, ఎలాగో హాస్ టల్కి తీసుకువెళ్ళడం నిర్లక్ష్యం చేసాము. ఈ జు దగ్గు ఏమాత్రమో బాధనిపించి వుంటు ది. అందుకని దగ్గు మందని నేను ప్పిందే నిజమనుకుని.. అంతే! అంత టే వేరే ఏమీ కాదు.

పెద్దల అడుగుజాడల్లో నడవాలని చూస్తారు పిల్లలు. పెద్దలు తప్పు దోవ పట్టినా తప్పుడుగా గైడ్ చేసినా ఫలితం ఇలానే వుంటుంది. ఈరోజు ఇది పొరపాటుగానే జరిగి వుండవచ్చు! కాని రేపు వూహ తెల్సిన తర్వాత..వయసొచ్చిన తర్వాత...నాకు కర్తవ్యం బోధపడింది.

అల్మైరాలోంచి సీసాని చేతుల్లోనికి తీసుకున్నాను. బాల్కనీలోంచి దూరంగా, రోడ్డు వారగా కనిపిస్తోన్న చెత్తకుండీ దగ్గర పడేలా విసిరేశాను.

**-జొన్నకూటి మార్టిన్ ఫిన్లె**
డోర్.నెం.17-23-30హార్సుపేట,
విజయవాడ-520 016.

# రెండ్రూపాయలు

"**ఏమోయ్ మూర్తీ! చూద్ద న్నా మనూర్లో ఎక్కడా కనిపించని ఈ చక్రకేళీలు ఎక్కడి ను తెప్పించావ్? చాలా రుచిగా ఉన్నాయ్" అడిగాడు అవ ని.**

"**గెలకు నూట యాభై రూపా లు చొప్పున కోనసీమ నుండి తెప్పించామసార్. మా నాన్నగా చక్రకేళీలంటే చాలా ఇష్టం. ప్రతిరోజు రెండుపూట్ల భోజ అయిన తర్వాత తినే వారు. వారికి ఇష్టమయినవి వడ్డించ కొడుగ్గా నా బాధ్యత కదా సార్ అందుకే ఈ పళ్ళు వార్జ క్కువయినా కోనసీమ నుండి తెప్పించాను" అన్నాడు మూ**

"మూర్తీ నిజంగా నువ్వెంత పు ముడవోయ్. నీలాంటి కొడుకును కన్న మీ నాన్నగారు అద ష్టవంతులు" అంటూ మూర్తి తండ్రి దినకార్య భోజనం చేస్తు న్నాడు అవధాని. అతని పంక్తిన కూర్చున్న వారందరూ కూడా మూర్తికి తండ్రి అంటే ఎంతిష్టమో? (చూడని కళ్ళతో) చెప కుంటున్నారు. తండ్రి పేరు చెప్పి భోజనంలో వడ్డించబడ న్న ఐటమ్స్ సంఖ్య చూసి.

భోజనం కానిచ్చి చేతులు తు ము కుంటున్న వాళ్ళ దగ్గరకొచ్చి "ఇదు ండి సార్! మా నాన్నగారికి చుట్ట ఇష్ట అ చుట్టలు ఇక్కడ ఏర్పాటు చేద్దాం ంటే ఒకరో ఇద్దరో తప్ప అందరు చుట్ట కా రు. కదా? అందుకని వెండివయితే అ రికి ఇవ్వొచ్చు అన్న ఆలోచనతో వెండి చ ట్టలు చేయించాను. తలోటి తీస్కోండి" అ టూ చుట్టలు పంచి పెట్టాడు మూర్తి.

"మూర్తి నిన్ను చూసి నేను చాల గర్వ పడుతున్నాను. నా కొడుకులు నన్ను ిలా చూసుకునేటట్టయితే ఈ క్షణంలో చ పో మ్మన్నా నేను సంతోషంగా చచ్చిపో ను. మళ్ళీ జన్మలోనయిన నీలాంటి కొ కు నాకు పుట్టాలి" అలా అంటున్న వ రావు కళ్ళు చెమర్చాయి. తనకున్న స్వరు కొడుకులు మూర్తిలాంటి వాళ్ళు నం దుకు బాధగా అనిపించినా చేసేది ఏ లేక చమర్చిన కన్నులు తుడుచుకొని మూ ఆప్యాయంగా వెన్ను నిమిరి వెండి చుట్ట తీసుకొని ఇంటి పు బయలుదేరాడు రాఘవరావు.

భోజనం చేసి వెండి చుట్ట తీసుకొ వాళ్ళందరూ మూర్తి గొప్పతనాన్ని పొగుడుతూనే ఉన్నారు. సి ఉన్న గది తలుపులోపల తెల్లచీర కట్టుకొని కూర్చున్న వైదేహమ్మ చెవిన పడ్డ మాటలు వాస్తవాన్ని ఆమె కళ్ళ ముం కి మరోసారి తీసుకొచ్చాయి.

"ఒరేయ్ మూర్తీ! రెండ్రూపాయలు ఉంటే ఇవ్వరా, రూపాయ్ చుట్టముక్కలు రూపాయ్ అరటిపళ్ళు తెచ్చుకుంటాను. ఎదవది చుట్ట కాల్చకపోతే తిన్న మెతుకులు అరుగుదలకి రాక పొట్టంతా మా సెడ్డ ఉబ్బరంగా ఉంటాదనుకో. అర్టి పండు తినకపోతే ఎదవది మలబద్ధకం పోదు" నెత్తిగ క్కుంటూ కొడుకు ముఖం వంక చూసాడు లచ్చుమయ్య.

"ఏం టొహా ఎదవ గోల తెల్లారనివ్వవు. ప్రతిరోజు రెండ్రూపాయలు అచ్చొచ్చినట్టు అడుగుతావు. అన్నీ ఎదవల వాళ్లే" విస్కీ గ్లాసులోనికి వంపుకుంటూ విసుక్కున్నాడు మూర్తి.

"అది కాదురా కడుపు బిర్రుగా ఉంటే ఊపిరాడదురా ఒక చుట్ట ముక్క కాల్చితే కడుపు వెంటనే మెత్తబడిపోద్ది" అన్నాడు లచ్చుమయ్య.



"తెల్లారి మూడు గంటలయినా విస్కీ సరిగ్గా కడుపులోకి ఎళ్లక నా కికారం ఒచ్చెత్తుంటే నీ రెండ్రూపాయల గోలేంట్రా? ఆ రెండ్రూపాయలు నీకిచ్చేబదులు నా పెళ్ళానికి మూర పువ్వులు తెచ్చుకోవచ్చు" విసుక్కుంటూ రెండు ముక్కలవ్వడానికి సిద్ధంగా ఉన్న రెండ్రూపాయల నోటుని తండ్రి లచ్చుమయ్య మీదకి విసిరాడు మూర్తి.

లచ్చుమయ్య మనసు చివుక్కుమంది. చిరుగుతున్న ఆ నోటుని భద్రంగా తీసి మూర్తి చేతికిస్తూ- "ఒరేయ్ మూర్తీ! తెల్లారకుండానే మందు గ్లాసు ముందు పెట్టుకు కూర్చునే నువ్వు నాకున్న చుట్ట అరటిపండు అలవాట్లు చెడ్డవని చెపుతున్నావంటే నిజంగా నువ్వు ఎంత సంస్కారవంతంగా ఎదిగావో తెలుస్తుంది.

పిల్లలు లేకపోతే ఎన్ని రకాల నరకాలు అనుభవించవలసి వస్తుందోనన్న భయంతో నిన్ను కన్నాంరా. నిన్ను పెంచడం నాస్తోమతుకి ఎక్కువే అయినా ఎన్నో రకాల కోర్కెలు వదులుకుని నిన్ను పెంచాం. కన్నవారివి చిన్ని కోర్కెలు తీర్చలేని తనయుల్ని కన్నందుకు వారిని సంస్కారహీనులుగా తయారుచేసినందుకు నాలాంటి తండ్రులకు శాస్తి కావలసిందేరా! నాలాంటి పేదింటి వాళ్ళు పిల్లల్ని పెంచడానికి, ఎన్నో అవసరాలు, సరదాలు, సుఖాలు, వదులుకోవాలి. పెంచినా వాళ్ళు అవసాన కాలంలో ఆదుకుంటారన్నమాట వట్టిది. నా రెండ్రూపాయల ఖర్చే నీకు ఎక్కువనిపిస్తే ఈరోజు నుంచి చుట్ట కాల్చను. అరటిపళ్ళు తినను" అంటూ అక్కడి నుండి వెళ్ళిపోయాడు లచ్చుమయ్య.

ఎన్నాళ్ళ నుండో ఉన్న అలవాటు ఒక్కసారిగా వదులుకునేసరికి లచ్చుమయ్యకి ఆరోగ్యం తేడా చేసి మంచం పట్టి చాలా కొద్ది రోజుల్లోనే కన్నుమూసాడు. రెండ్రూపాయలు తండ్రికివ్వడానికి విసుక్కున్న మూర్తి పేరు కోసం వేలు ఖర్చుపెట్టి తండ్రి దినకార్యాలు జరిపించి వెండి చుట్టలు పంచాడు.

మూర్తిలాంటి మేడిపళ్ళను కన్న తల్లిదండ్రులకు ఊహించని అవమానాలు ఎన్నో? తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఖర్చుపెట్టడానికి ఏడ్చేవాళ్ళు వాళ్ళు చనిపోయిన తర్వాత గోదానాలు, భూదానాలు, స్వర్ణదానాలు చేసి పదిమందిలోను గొప్పనిపించుకుంటారు. పట్టెడు అన్నం పెట్టని కొడుకు పదిమందిలోను వేలుఖర్చుపెట్టి పరపతి పెంచుకోవడం చూస్తున్న తల్లిదండ్రుల ఆత్మలు పైలోకాల్లో ఏడ్వలేక నవ్వుతుంటాయ్.

బుగ్గలపై జారుతున్న కన్నీటిని తుడుచుకుంటూ భర్త వుండగానే నానా కష్టాలు పడే తను అతను లేకుండా కొడుకు కోడలు దగ్గర ఇంకెన్ని కష్టాలు ఎదుర్కోవాలో అనుకుంటూ తనకూడా భర్త దగ్గరకు వెళ్ళిపోతే సుఖపడుదును అనుకుంది వైదేహమ్మ.

**-ఉప్పిన కనకదుర్గ,**
డోర్.నెం.7-40-6ఎ, కల్రిసత్యవతినగర్,
తాడేపల్లిగూడెం-534101.